

కొట్టింది. సీనయ్య విసుగ్గా కుక్కిమంచంలో కూలబడ్డాడు. ఇల్లంతా బావురుమంటూంది. బుంగకోసిన మడిలోని నీరులా, అనేకవిధాలుగా ఆలోచనలు జారసాగాయి.

అంతకుముందు ఒక రైతు అన్న మాటలు జ్ఞప్తికి వచ్చి, 'నిజంగా తను చిన సింహాలు నుంచే చెడిపోతున్నాడా?' అని తనను తానే ప్రశ్నించుకుని, 'లేదు' అని సమాధానం చెప్పుకున్నాడు.

'అయితే బాగు పడుతున్నట్లా?'

'ఎందుకు కాదు?' సమర్థించుకున్నాడు. కాని ఎక్కడో వెలితి తొంగి చూసింది. తన ఎరికలో బాగుపడ్డ వాళ్ళందరినీ తీసుకుని వాళ్ళందరూ ఎలా, ఎలా బాగుపడ్డారో తడివిచూశాడు.

వాళ్ళందరూ న్యాయమార్గాన బాగుపడలేదు. అంటే బాగు పడడానికి, న్యాయానికి జత కుదరదన్నమాటేగదా? ప్రతివాడూ బాగు పడడానికి ప్రయత్నించడం సహజం. అయితే కొందరికి అవకాశం రాదు; మరి కొందరికి అవకాశం అందివచ్చినా, వినియోగించుకునేటందుకు శక్తి చాలదు. అందుచేత ఉన్నచోటనే పడి ఉంటున్నారు. అంతేకాని, న్యాయంమీద విశ్వాసంచేత కాదు. ఈ భావనలు సీనయ్యకు హుషారును అందిచ్చాయి.

'ఇంతకూ తను చేసిందేమిటి? కొంత వరకు పరశునాయుడి భార్యను మోసగించాడు తను. అంతేకదా?

'పరశునాయుడు మాత్రం, తను అతని వద్ద పాలికాపుగా ఉంటున్న రోజుల్లో మోసం చెయ్యలేదా? ఏనాడైనా శ్రమకు తగిన ఫలితం ఇచ్చాడా? ఎవరినీ ఎలాగూ మోసం చెయ్యకుండా అంత ఆస్తి ఎలా సంపాదించగలిగాడు? ఈ లోకంలో ప్రతిఒక్కడూ తోటివాళ్ళను మోసంచేస్తూనే జీవిస్తున్నాడు. తనూ, చినసింహాద్రీ, పరశునాయుడూ— అందరూ అంతే.

'తను పరశునాయుడి వద్ద నూటికి అర్ధ రూపాయి వడ్డీ చొప్పున వెయ్యి రూపాయలు తీసుకుని ప్రోనోటు వ్రాశాడు. మరో అర్న మాసాలకు కన్ను మూశాడు పరశునాయుడు. అతను జారిపోగానే నోటు తగువుల్లో పడింది,




ఎంతో
రుచిగా ఉంటుంది
లాక్టవిటా
ఆదర్శమైన ఆహార పానీయం.


VITALONE RESEARCH INSTITUTE
PRIVATE LTD. MADRAS-21



మా కొత్త ప్రొడక్టు
ప్రవేశపెట్టుచున్నాము
ఐటెక్స్




కుంకుం
పేస్టు
అన్నిచోట్లా
లభించును



అరవింద్ లేబరెటరిస్
పో. బా. 1415 — మద్రాసు-17.





లిటిల్స్
గ్రైప్‌వాటర్

చంటిబిడ్డలకు ఎదబిడ్డలకు తరచువచ్చే అజీర్ణము మొద లైన ఉదరవ్యాధులను నివారించును. ఉదరమును చక్కబెట్టుటతో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.




తయారుచేయువారు:
లిటిల్స్ ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు—2.


## ఋణం

పరశునాయుడు అప్పటితో ఆదుకోకపోతే, పెళ్ళాంమెడ తనకు దక్కేదికాదు. అయితే, తను ఉపకారం చేసినవాడికే అపకారం చేశాడా?'

సీనయ్య మనస్సు ఒడ్డునపడిన చేపలా కొట్టుకుంది ఒక్కక్షణం. తరువాత, తను మాత్రం పరశునాయుడికి ఉపకారం చేయలేదు కనకనా? హాస్పిటల్‌లో దిక్కులేక పడి ఉన్నప్పుడు, కన్నకొడుకు కంటే ఎక్కువ సేవ చేశాడు. దానికీ, దీనికీ చెల్లు అని సర్ది చెప్పుకున్నాడు సీనయ్య.

ఇంతకూ చినసింహాలు— "సుబ్బలా ఉండు. నేను సూసుకుంటాగా సంగతి" అని చెప్పే దాకా ఆ ఉద్దేశమే తనకు లేదు. తరువాత మాత్రం తాను ప్రమాణం ఏమైనా చేశాడా? ఏమీ లేదే! అంతా అతనే చూసుకున్నాడు. ఎంత చక్కగా చెప్పాడు! ఒక్కమాట నోరెత్తలేకపోయాడు.

"ఇప్పుడందరూ నూరు రూపాయలు బదులిచ్చి, రెండొందలు ఇచ్చినట్టు, నోటు కట్టించుకుంటున్నారుకదా? ఎందుకని? రెండు, రెండున్నర వడ్డీలు నోటుల్లో పడడానికి వీల్లేదు; రూలొప్పుకోదు. రేపు పొద్దున కోర్టుల్లో పడితే, గవర్నమెంటు రేటుకు తెగ్గోసిపారేసారు. అందుకనే ముందు జాగ్రత్తపడి ఎక్కువ వడ్డీ అంతా అసల్లోనే కుక్కి వంద ఇస్తే, రెండొందలకి, రెండొందలిస్తే నాలుగొందలకి వ్రాయించుకుంటున్నారు. ఇదే రివాజయింది. అలానే లోక రివాజుగా పరశునాయుడు కూడా, సీనయ్యకు అయిదొందలిచ్చి, రెండు రూపాయలు వడ్డీ ఖరారు చేసుకుని, నోటుమాత్రం వెయ్యి రూపాయలకు, అర్ధ రూపాయి వడ్డీ చొప్పున వ్రాయించుకున్నాడు. ఇదీ జరిగిన సంగతి. యథార్థం అంతే అయి ఉండాలి. పరశునాయుడు జారిపోబట్టి సీనయ్య ఇరుకున పడ్డాడు. ఇప్పుడు పరశునాయుడి పెళ్ళాం నోటు పట్టుకుని వెయ్యి రూపాయలూ, వడ్డీ రావాలంటే ఎలా? సీనయ్య ఎక్కడనుంచి తెస్తాడు? అని గట్టిగా చినసింహాలు నిలవకపోతే, పరశునాయుడి పెళ్ళాం ఊరుకునే బాపతేనా?

'తింటే తను వందరూపాయలు తినుగాక, దాదాపు నాలుగు వందలు లాభం చూపించాడు. ఎవరు చేస్తారు అంతపని?' సీనయ్య మనసులోనే సింహాలును కీర్తించాడు. ఆ సమయంలో చంద్రి చేసిన పొడుపని జ్ఞప్తికి వచ్చి, కోపం మంటలా లేచింది.

'అవసరం వచ్చి మగవాడు అడ్డమైన గడ్డి కరిస్తే కరుస్తాడు. మధ్యన దీనికేం బాధ? హద్దు మీరిన ఆడదాన్ని ఎముకలు విరగ్గొట్టి బయటకు ఈడవాల్సిందే. పాపంలేదు.' ఇలా సీనయ్య తనను తాను చాలాసేపు సమర్థించుకుంటూ కూర్చున్నాడు. ఈ ఆలోచనలి

నుంచి తప్పరిల్లేసరికి బారెడు పొద్దెక్కింది.

మబ్బువిడిచిన ఎండ, పొరవిడిచిన పాములా పాకుతూంది. సీనయ్యకు ఇక ఇంట్లో కూర్చోవడం విసుగెత్తింది. కోడెలను తోలుకుని పొలానికి బయలుదేరాడు.

చంద్రి గడపమీద రాటకానుకుని స్తబ్దంగా కూర్చుంది. అలా కూర్చోవడం ఆమెకెన్నడూ అలవాటులేదు. సరిగ్గా మూడు నెలల కిందట, అర్ధరాత్రి, సీనయ్య ఆమెను చావదన్ని బయటకు ఈడ్చివేశాడు. చంద్రి ఒక్కమాట కూడా ఎవ్వరితోనూ అనకుండా తన పుట్టింటికి వచ్చేసింది. అప్పటినుంచి అదే వరస. ఎవ్వరేమి చెప్పినా వినిపించుకోదు. పల్లెత్తి ఒకరితో తన గొడవ చెప్పుకోదు.

నందివర్ధనాలమీద నిలిచిన నీటి బిందువులను గాలితెర సుతారంగా దులుపుతూంది. బొద్దు ఊదని మేకపిల్ల లోకాన్ని వింతగా చూస్తూంది. చంద్రికి నీటిమీద దృష్టేలేదు. ఆమె చూపులు కొత్తనీటిలో, కనకాంబరం రంగు చీర కట్టుకున్న చూలాలిలా ఉన్న చెరువు మీదకు సాగిపోతున్నాయి.

'నిన్నటివరకు దానిలో ఒక్క నీటిబొట్టు లేదు. కాని ఈ రోజున? కాలం ఎంత చిత్రమైనది!' ఇదే భావన ఆమెలో సుళ్లు తిరగ సాగింది. ఈ భావనలో మునిగిపోయి ఉన్న చంద్రి, పరిచితమైన మువ్వల సవ్వడి వినిపించేసరికి ఒక్కసారి ఉలికిపడి వీధివైపు చూసింది. కోడెలు ఒక్క క్షణంలో ఆమెను చుట్టుముట్టి, ఆనందంతో చిందులు తొక్కుతూ, నాకడం ఆరంభించాయి. వాటి మూగమమతకు ఆమె హృదయం విచలితమయింది. ఒక్క అదటున ఇంట్లోకి పరుగెత్తి, చేటనిండా తవుడు తీసుకు వచ్చింది. మళ్లీ చాలారోజులకు ఆమె చేతిమీదుగా కమ్మని తవుడు దొరకటంతో అవి ఒళ్లు మరిచిపోయాయి. ఒకే తొందరతో తినసాగాయి.

వెనకనుంచి వస్తున్న సీనయ్యకు ఈ దృశ్యం చూసేసరికి కోపం పుట్టుకొచ్చింది. గట్టిగా, ఉక్రోషంతో అదిలించాడు. కోడెలు కదల్లేదు సరికదా, మోర కూడా తిప్పలేదు. దానితో సీనయ్య మరీ రెచ్చిపోయి, వెనకాముందూ చూడకుండా వాటిని బాదుతూ, ఆ సమయంలోనే ఒడుపుచూసి చంద్రిని కూడా ఒక్క దెబ్బవేశాడు.

"అమ్మా" అంటూ చంద్రి బాధగాఅరిచింది.

అంతే. కోడెలు మోరలు ఎగేసి, కళ్లవెంట నిప్పులు రాలుస్తూ బుసలుకొట్టాయి. అందులో పెల్లది సీనయ్యను ఒక్క అదటున బారెడు దూరం పడేటట్లు ఎగరవేసి అతడు కింద పడేసరికల్లా కుమ్మడానికి ఉరికింది.

చంద్రి పిచ్చిదానిలా అరుస్తూ సీనయ్యను చుట్టేసుకుంది. ఆ కేకకు చుట్టుపక్కలవాళ్లు పెద్దగా అరుస్తూ వచ్చిపడ్డారు.

చంద్రి చుట్టుకోవడంతోనూ, చుట్టుపక్కలవాళ్ళు చేరడంతోనూ కోడెలు సీనయ్యను వదలక తప్పిందికాదు. దూరంగా తొలగిపోయాయి.

సీనయ్య చెక్కు చెదరలేదు. చంద్రికి మాత్రం స్పృహ తప్పింది. తలమీద తగిలిన దెబ్బనుంచి రక్తం ఆగకుండా కారుతున్నది. ఆ రక్తమే సీనయ్య గుండెలమీద పడి అతను తొడుక్కున్న బనియను అంతా రక్తసిక్తమయింది.

గాయానికి పంచదారవేసి కట్టు కట్టారు. ముఖంమీద నీళ్ళు జల్లసాగారు.

"ఆడి చేతిదెబ్బతిని, ఆడి పానానికే అడ్డుపడింది. లేకుంటే కోడెల్లు బతకనిచ్చేవేనా!" అన్నది ఒకామె ఆ గుంపులోంచి.

"పాపం! ఒట్టిమనిసికూడా కాదు. ఆడికి సెతులెలావచ్చాయో, అంత దెబ్బెయ్యడానికి!" మరొకామె ఈసడించింది. ఆమాట వినేసరికి సీనయ్యకు ఒక్కసారి గుండె ఆగినట్లయింది. ఇక మరేమాటా అతడికి వినిపించలేదు. ఒక పక్క అనంతమైన ఆవేదన, మరొకవంక అనిర్వచనీయమైన ఆనందానుభూతి అతణ్ణి పెనవేసుకుపోయాయి.

మరికొంతసేపటికి చంద్రికి స్పృహ వచ్చింది. స్పృహరాగానే ఆమె అడిగినమాట— "మావఁ ఏడీ?" అని.

సీనయ్య బావురుమంటూ, ఆమెను చుట్టుకుపోయాడు.

మళ్ళీ సీనయ్య ఇల్లు చంద్రి కడియాల సవ్వడితో కలకలలాడ సాగింది.

"నాకు తెలుసు,మావాఁ, నువ్వు మంచోడివని. కాని నామాట యినకుండా, తప్పుదారినపోతుంటే సూస్తూ ఎలా ఊరుకునేది? ఈ యింట సిరి నిలవద్దా? అప్పటికే అవునా, కాదా అని అనుమానం." సిగ్గుతెరలు చంద్రిని ముంచివేశాయి.

"అందుకే నువ్వేటి చేసినా భరించడానికి సిద్ధమయ్యే, పెట్లోని నాలుగొందల పైసలుకు పట్టుకెళ్ళి, నీకు తెలియకుండా పరశునాయుడు పెళ్ళానికిచ్చేశాను. కరణమయ్యే లెక్క కట్టినాడు. అంతయినా ఇంకా మీ ఏభై రూపాయలు సాలినాయికావు" అన్నది చంద్రి, సీనయ్యకు అన్నం వడ్డిస్తూ. "అదీ యిచ్చేద్దాం. మన కెందుకాపాపం" అన్నాడు సీనయ్య.

కోడికూయ జాము అయి ఉంటుంది. సీనయ్య యాభై రూపాయలూ రొంటిన దోపుకుని "పట్నమనగా ఎంత! చిటికెలో ఎల్లి ఆళ్ల డబ్బు ఆళ్ల పాదాలదగ్గరుంచి దండం పెట్టి రాసూ!" అంటూ చంద్రి చెంపలమీద చిటికవేసి బయలుదేరాడు.

'ఏ జనమలో ఋణమో! లేకుంటే చంద్రిలాంటి ఆడది నాకు దొరుకుద్దా!' అని అనుకున్నాడు అడుగుల జోరులో.

కోడికూసింది. నన్నని వెలుగు రేకలు దిక్కులను ఆవరించుకున్నాయి. ★


# తెల్లమచ్చలు

శ్వేతారి తెల్లమచ్చలకు ఉపయోగకరమైన మందు. 15 రోజులు వాడేందుకు మందు ఉచితంగా సప్లయి చేయబడును. మచ్చల వివరములు తెల్పుచూ ఇంగ్లీషులో వ్రాయండి:

**Sri Krishna Chandra Vaidya,**
**(A.V.) P.O. Katrisarai, (Gaya)**

# పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, వ్రేళ్ళ పొలుకుపోయి పాదము నేలపై బెట్టలేక రాళ్ళు తగిలిన త్రుళ్ళిపడువారు పైపూతగా వాడినచో వ్రేళ్ళతో సహా మాయంచేయుగల సంజీవి పెళ పోస్టు ఖర్చులతో రు. 5—50 న. పై.

కొక్కోకము చి. తపాలునాలుగలదిరు.1—50
దాంపత్య రహస్యములు రు. 3—00
తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4—50
తెలుగు అంగ్లభాషాబోధిని రు. 5—00

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో

3, ఘలయపెరుమాళ్ వీధి, మద్రాసు - 1

# పాదముల దురద చర్మము దురద

మీ చర్మము యొక్క దురద, మంట మీకు పూర్తిగా అశాంతి కలిగించుచున్నదా? మీ చర్మము పగిలి, రక్తము కారుచున్నదా? పాదముల వేళ్ళనందున పగుళ్ళు ఏర్పడినవా? ఇట్టి పగుళ్ళు యింకనూ హెచ్చుచున్నవా? ఇట్టి చర్మ వ్యాధులను కలిగించు క్రిమి వేర్వేరు నామములతో వ్యవహరింప బడుచున్నది. మీ చర్మ వ్యాధులు పూర్తిగా తొలగుటకు అందుకు కారణభూతములైన క్రిమి సంపత్తిని నశింప జేయవలయును. శాస్త్రోక్తముగా తయారైన నిక్సోడెర్మ్ (NIXODERM)తో మొదటి పూతకే దురదతగ్గి, క్రిములు నశించి చర్మము యథా ప్రకారముగా మృదువై శుభ్రపడును, నిక్సోడెర్మ్ (NIXODERM) జయప్రదముగా దురదను పోగొట్టి, కాళ్ళ పగుళ్ళు నయము చేయుటకు తోడ్పడి తదితర గజ్జి, మొటిమలు, చీడ, కురుపులు, తామర మొదలగు శారీరక చర్మ వ్యాధులనుగూడ నయము చేయును. మీకు పూర్తిగా గుణమునిచ్చి, సంతృప్తి పరచగల నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.